
కాటారం : ప్రచారం చేపడుతున్న బీఆర్ఎస్ నాయకులు


మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గ్రామాల్లో ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

- పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్దన్
- గులాబీ గూటికి చేరిన పలువురు
- గడపగడపకూ వెళ్లి ప్రచారం

మహదేవపూర్, నవంబర్ 16 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామా ల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యం లో ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతులను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పుట్ట మధూకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పీ మమత, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, కాళేశ్వరం ఆలయ మాజీ చైర్మన్ పోత వెంకటస్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కే రాకేశ్, ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాపురావ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జక్కయ్య, కాళేశ్వర ఆలయ డైరెక్టర్ కలికోట దేవేందర్, సీనియర్ నాయకులు అన్కారీ ప్రకాశ్, ప్రభాకర్, టీ శ్రీహరి, రమేశ్, చిటికేసి శ్రీనివాస్,


కాళేశ్వరం : మజీద్‌పల్లిలో..

తలారి గట్టయ్య, మండల యూత్ అధ్యక్షుడు అలీం ఖాన్, తోట మనోజ్, పవన్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాటారంలో..

కాటారం : కారు స్పీడును ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్ అన్నారు. మండలంలో ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం ఊపందుకున్నది. దీనిలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ప్రచార రథంతో భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ మరోసారి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, మంథని గడ్డపై ఈసారి గులాబీ జెండా ఎగురడం తథ్యమన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితేనే మ్యానిఫెస్టోలోని హామీలన్నీ అమలవుతాయన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్యా రెడ్డి, ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, ఎస్టీ సెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు తైనేని సతీశ్, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, రాంచందర్, నాయకులు బొడ్డు రాజబాబు, సంతోష్, వెంకటస్వామి, శ్రీలక్ష్మి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### పుట్ట మధూకర్‌ను గెలిపించాలి

కాళేశ్వరం/ మల్హర్ : బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని సర్పంచ్ వసంతా మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ పవన్ కోరారు. కాళేశ్వరంతో పాటు పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. కాళేశ్వరంలోని మజీద్‌పల్లి, పాతగూడెం తదితర వార్డుల్లో గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. గ్రామ అధ్యక్షుడు రమేశ్, అనంద్, నాయకులు ఓగేశ్, సడవలి, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. మల్హర్ మండలంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ది లింగమూర్తి, మమతా నర్సయ్య, నాయకులు కోట రవి, మల్క ప్రకాశ్‌రావు, డీ రాజేశ్వరావు, మల్క రాజేశ్వర్‌రావు, గుమ్మడి రవి, సిద్ధుల ఓదేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పుట్ట మధు పర్యటన

మహదేవపూర్/కాళేశ్వరం, నవంబర్ 16 : బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ నేడు (శుక్రవారం) మండలంలోని బ్రాహ్మణపల్లి, రాపల్లికోట, ఎన్కపల్లి, కిష్టారావుపేట, పెద్దంపేట, నగపల్లి, మద్దులపల్లి, పలుగుల, కుంట్లాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు.

## చేపలవేటకు వెళ్లి..

### చెరువులో మునిగి ఒకరి మృతి

వాజేడు, నవంబర్ 16 : మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామానికి చెందిన పాయం భిక్షపతి(53) బుధవారం సాయంత్రం గ్రామశివారులోని చెరువులోకి చేపలవేటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. భిక్షపతి కోసం కుటుంబ సభ్యులు గురువారం చెరువులో గాలించి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పోలీసులు ఏటూరునాగారానికి తరలించారు. భిక్షపతికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కాటారం, నవంబర్16 : మండలంలోని రేగులగూడెం జీపీ పరిధిలోని రుద్ర జిన్నింగ్ మిల్‌లో గురువారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8-12 శాతం తేమ గల పత్తిని రైతులు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జిల్లా ఇన్‌చార్జి కనకశేఖర్, ఏఎంసీ కార్యదర్శి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


బ్యాంక్ సేవలపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం సభ్యులు

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

### టీజీబీ మేనేజర్ లక్ష్మారెడ్డి

మహదేవపూర్, నవంబర్ 16 : ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బోధనపల్లి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీజీబీ ఆధ్వర్యంలో ఎంవీ ఫోక్ ఆర్గనైజేషన్ వారితో విద్యార్థులకు బ్యాంక్ సేవలు, సాంకేతికతపై అవగాహన కల్పించారు. కళాజాత బృందం సభ్యులు బ్యాంక్ సేవలపై ఆటపాటలతో వివరించారు. నగదు రహిత లావాదేవీలు, బీమా సౌకర్యం, సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతా తీసుకోవాలని మేనేజర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే హరిప్రియా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్

గార్ల, నవంబర్ 16 : బీఆర్ఎస్ ఇల్లెందు నియోజకవర్గం అభ్యర్థి హరిప్రియా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ చేసిన అభివృద్ధి గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరినట్లు వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, జిల్లా ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రావు, పట్టణ అధ్యక్షుడు గాజుల గణేశ్, మహిళా మండల అధ్యక్షురాలు భవాని, వీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ తనిఖీ

గణపురం, నవంబర్ 16 : మండలంలోని అంబులెన్స్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ మేరుగు నరేశ్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108లోని మెడికల్ ఇంక్వ్యామెంట్స్, మెడికల్ స్టాక్ వాటి పనితీరును పరిశీలించారు. వాహనంలోని ఆధునిక టెక్నాలజీని గురించి వివరించారు. ఎమర్జెన్సీ కేసుల విషయంలో వెంటనే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 108 ఈఎంటీ సురేశ్, పైలెట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

### జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్ రాంకుమార్

భూపాలపల్లి రూరల్, నవంబర్ 16 : 2023-24 విద్యా సంవత్సరానికి ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు ఈ నెల 30 వరకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు డీఈవో ఎన్ రాంకుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 16 ప్రవేశాలకు తుది గడువు కాగా, అభ్యర్థుల కోరిక మేరకు మరోసారి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు https://www.telanganaopen school.orgwlhalh వెబ్‌సైట్‌ను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు.

## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- అదనపు కలెక్టర్ వేణుగోపాల్

ములుగుటౌన్, నవంబర్16 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ డీ వేణుగోపాల్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023-24 ఖరీఫ్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. 17 శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రంలో షెడ్, తాగు నీరు వంటి సదుపాయాలు కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అరవింద్ రెడ్డి, జిల్లా పౌర సఫరాల సంస్థ డీఎం రాములు, డీఆర్డీవో నాగ పద్మజ, డీపీవో గౌస్ హైదర్, ఏఈవోలు, ఏవోలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్


గోపాలపురంలో కవాతు చేస్తున్న పోలీసులు

## పోలీసుల కవాతు

గార్ల/ బయ్యారం, నవంబర్ 16 : ఎన్నికల నేపథ్యంలో గోపాలపురం, పినిరెడ్డిగూడెం, చిన్న బంజర, బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం, గొల్లగూడెం, లక్ష్మీనర్సింహాపురం గ్రామాల్లో పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సీఐ బాబురావు, ఎస్సైలు వెంకన్న, ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.